


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 521 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 13- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



## సమయం వచ్చినపుడు తగిన శాస్తి జరుగుతుంది కవిత

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ ఉద్యమ నేత, ప్రజా నాయకుడు కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కవిత తెలిపారు. మానవత్వం లేని ముఖ్యమంత్రి తన వైఖరిని మార్చుకోవాలని కవిత సూచించారు. తెలంగాణ సమాజం ఇలాంటి దుశ్చర్యలను గమనిస్తోందని, సమయం వచ్చినపుడు ఇంతకింత తగిన శాస్తి జరుగుతుందని ఆమె అన్నారు.



# బీఆర్ఎస్‌తో సత్సంబంధాలా

-అలా ఉంటే మీపై పోటీ పెట్టకుండా ఉంటారా?
-రాజకీయంగా ప్రత్యర్థులమనే భావన ఉండాల్సిందే
-సభ జరిగినన్ని రోజులూ సభ్యులు హాజరుకావాల్సిందే
-ప్రతిపక్షాన్ని తిట్లతో కాదు.. సబ్జెక్టుతో తిప్పికొట్టాలి
-విపక్ష సభ్యుల గందరగోళంపై విప్‌లు స్పందించలేదేం?
-ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి
-ఇకపై అన్ని నియోజకవర్గాలకూ సమానంగా నిధులు
-సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు
-ఎమ్మెల్యే జయవీర్ మధ్యలో వెళ్లడంపై సీఎం అసహనం



# కేటీఆర్‌ను అసెంబ్లీకి రానివ్వొద్దు

-ఢిల్లీలో మీడియాతో కాంగ్రెస్ ఎంపీలు

న్యూఢిల్లీ, మార్చి 12 రాష్ట్ర అసెంబ్లీ, ముఖ్యమంత్రిని కించపరిచేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రాకుండా శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్యలు తీసుకోవాలని కోరారు.



## 14న మద్యం షాపులు బంద్

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. 14వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయనున్నారు.



## జగిత్యాలలో భారీ క్రీప్టో మోసం.

హైదరాబాద్ : జగిత్యాల జిల్లాలోక్రిప్టో కరెన్సీ మోసం వెలుగు చూసింది. మెటాఫండ్ అనే క్రిప్టో కంపెనీలో లాభాల ఆశ చూపి తమను మోసం చేశాడంటూ కొడిమ్యాల కు చెందిన బాధితులు మోసం కస్తూరి రాకేష్ అనే వ్యక్తిని నిలదీస్తున్నారు. రాకేష్ మాయమాటలు నమ్మి తాము ఏడు లక్షల పెట్టుబడి పెట్టడంతో పాటు మరికొందరితో 70 లక్షలు పెట్టుబడి పెట్టించినట్లు బాధితురాలు ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఇన్వెస్ట్ చేసిన తర్వాత డబ్బులు రాకపోవడంతో 8 నెలలుగా రాకేష్ చుట్టూ తిరుగుతున్నట్లుగా బదితురాలు ఆరోపిస్తుంది.

# స్మార్ట్ రేషన్ కార్డులు

-ఏటీఎం కార్డు తరహాలో రూపకల్పన
-పీవీసీ కార్డుపై క్యూ ఆర్ కోడ్, రాష్ట్ర ప్రభుత్వ లోగో సహా కుటుంబ పెద్ద పేరు
-1.20 కోట్ల కార్డుల ముద్రణకు టెండర్లు ఆహ్వానించిన పౌర సరఫరాల శాఖ
-25వ తేదీ వరకు దాఖలుకు అవకాశం

హైదరాబాద్, మార్చి 12 : రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. కొత్త కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల స్థానంలో క్యూఆర్



కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులను అందించేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. గంటల దాకా టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది.



# 19న రాష్ట్ర బడ్జెట్

-27 వరకు అసెంబ్లీ మొత్తం 12 పని దినాలు
-నేడు, 15న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు, చర్చ
-17, 18 తేదీల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లులు
-చర్చించి ఆమోదించనున్న సభ 21, 22న బడ్జెట్‌పై చర్చ
-ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదంతో 27న ముగింపు
-సమావేశాల్ని మరో 4 రోజులు పొడిగించాలన్న బీఆర్ఎస్
-15 రోజులు నడపాలన్న బీజేపీ

హైదరాబాద్, మార్చి 12 : రాష్ట్ర శాసన సభా బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు.. 12 రోజులపాటు జరగనున్నాయి. చివరి రోజు ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించి, సమావేశాలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసన సభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశం బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, విపక్ష పార్టీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తో సత్సంబంధాలా!

**-అలా ఉంటే మీపై పోటీ పెట్టకుండా ఉంటారా?**
**-రాజకీయంగా ప్రత్యర్థులమనే భావన ఉండాల్సిందే**
**-సభ జరిగినన్ని రోజులూ సభ్యులు హాజరుకావాల్సిందే**
**-ప్రతిపక్షాన్ని తిట్లతో కాదు.. సబ్జెక్టుతో తిప్పికొట్టాలి**
**-విపక్ష సభ్యుల గందరగోళంపై విప్‌లు స్పందించలేదేం?**
**-ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి**
**-ఇకపై అన్ని నియోజకవర్గాలకూ సమానంగా నిధులు**
**-సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**
**-ఎమ్మెల్యే జయవీర్ మధ్యలో వెళ్లడంపై సీఎం అసహనం**

హైదరాబాద్, మార్చి 12 : "కొంతమంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీతో సత్సంబంధాలు కలిగి ఉండాలనుకుంటున్నట్లు నాకు సమాచారం వస్తోంది. అలా ఉంటే వచ్చే ఎన్నికల్లో మీపై ఆ పార్టీ పోటీ పెట్టదని అనుకుంటున్నారా? అలా ఉండడం వల్ల తాత్కాలికంగా ఇబ్బంది ఉండకపోవచ్చేమో గానీ.. భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అది మీ గెలుపోటములపైనా ప్రభావం చూపుతుంది" అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీతో రాజకీయంగా ప్రత్యర్థులమనే భావనతో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తమ వ్యవహారశైలి మార్చుకోవాలంటూ సున్నితంగా హెచ్చరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, వ్యవహరించాల్సిన తీరుపై చర్చించేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్-1లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సభ్యులు అంశాల వారీగా, విభాగాల వారీగా సబ్జెక్టుపై పట్టు సాధించాలని, లేదంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలకు దీటుగా సమాధానాలు చెప్పాలంటే కచ్చితంగా అన్ని సబ్జెక్టులపై పట్టుండాలన్నారు. ప్రభుత్వం



ఏర్పాటైన తరువాత ఇప్పుడు ప్రవేశపెట్టేది పూర్తిస్థాయి బడ్జెట్ అని, ఈ దృష్ట్యా ఈ సమావేశాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.

### సభ్యులు వందశాతం హాజరుకావాల్సిందే..


15 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించేందుకు ఈ సమావేశాల్లో అవకాశం దక్కిందని సీఎం రేవంత్ అన్నారు. సభ్యులంతా సభ జరిగినన్ని రోజులు వందశాతం హాజరు కావాల్సిందేనని చెప్పారు. సభ జరిగేదే ఏడాదిలో 20-25 రోజులని, అందులోనూ 3-4 గంటలపాటే సభ ఉంటుందని పేర్కొన్నారు. ఆ సమయం కూడా కేటాయించలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా.. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ఎంపీల హాజరుపై సోనియాగాంధీ ప్రత్యేకంగా దృష్టి సారిస్తారనే విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఇక్కడ కూడా అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజులు విప్‌లు సభ్యుల హాజరును పరిశీలించాలని సూచించారు. సభలో సభ్యులంతా సమన్వయంతో వ్యవహరించాలని, ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కోవాలని అన్నారు. ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తాయని, అధికార పార్టీ సభ్యులుగా సంయమనం పాటించాలని అన్నారు. అయితే అవసరమైనప్పుడు మాత్రం బలమైన కౌంటర్లు ఇవ్వాలన్నారు. సభలో బడ్జెట్‌తోపాటు అప్పులపై శ్వేతపత్రం పెట్టే అంశంపై ఆలోచిస్తున్నామని సీఎం తెలిపారు. గవర్నర్ ప్రసంగం అనంతరం బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం చేస్తున్న సమయంలో విప్‌లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల్లో చాలా మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నందున.. శాసనసభలో వ్యవహరించాల్సిన తీరుపై వారు సీనియర్లతో చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆరు నుంచి పది మంది ఎమ్మెల్యేలు బృందంగా ఏర్పాటు కావాలని, వారికి ఆసక్తి ఉన్న అంశాలపై బృందంలో చర్చించాలని అన్నారు. అవసరమైతే సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతోనూ చర్చించి సమాచారం పొందాలన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలకు తిట్లతో కాకుండా సబ్జెక్టుతో సమాధానాలు చెప్పాలన్నారు. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండాలని, ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం నిర్దేశించారు.

# 19న రాష్ట్ర బడ్జెట్

**-27 వరకు అసెంబ్లీ మొత్తం 12 పని దినాలు**
**-నేడు, 15న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు, చర్చ**
**-17, 18 తేదీల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లులు**
**-చర్చించి ఆమోదించనున్న సభ 21, 22న బడ్జెట్‌పై చర్చ**
**-ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదంతో 27న ముగింపు**
**-సమావేశాల్ని మరో 4 రోజులు పొడిగించాలన్న బీఆర్ఎస్**
**-15 రోజులు నడపాలన్న బీజేపీ**

హైదరాబాద్, మార్చి 12 : రాష్ట్ర శాసన సభా బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు.. 12 రోజులపాటు జరగనున్నాయి. చివరి రోజు ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించి, సమావేశాలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసన సభా వ్యవహారాల కమిటీ(బీఏసీ) సమావేశం బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, విపక్ష పార్టీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆ వెంటనే.. మధ్యాహ్నం బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సమావేశాలను ఈ నెల 27 వరకు నిర్వహిస్తామని ప్రకటించారు. అంటే... బుధవారం గవర్నర్ ప్రసంగంతో కలుపుకొని సభ 12 రోజుల పాటు పని చేసినట్లవుతుంది.తేదీల వారీగా సభలో కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ నెల 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. 14న హెూలీ పండుగ సందర్భంగా సభకు సెలవు ఉంటుంది. తిరిగి 15న సభ సమావేశమవుతుంది. ఆ రోజు కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. రెండ్రోజులు జరిగే ఈ చర్చలో అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు విపక్ష సభ్యులకు కూడా మాట్లాడే అవకాశం కల్పిస్తారు. అనంతరం గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిస్తారు. ఆయన అదే రోజు ఢిల్లీకి వెళ్తారు. 16న ఆదివారం సభకు సెలవు. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీలకు స్థానిక సంస్థల్లో.. విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లకు సంబంధించిన మరో రెండు బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెడుతుంది. అదే రోజు ఈ బిల్లులపై చర్చను ప్రారంభిస్తారు. 18న కూడా ఈ బిల్లులపై చర్చను జరిపి.. అదే రోజు ఆమోదిస్తారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి(2025-26) సంబంధించి బడ్జెట్‌ను 19వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెడతారు. మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెడతారు. ఆ తర్వాత ఉభయ సభలు ఆ రోజుకు వాయిదా పడతాయి. 21, 22 తేదీల్లో బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది. 24, 25, 26 తేదీల్లో వివిధ శాఖల బడ్జెట్ పద్దులపై చర్చ జరుగుతుంది. 27న తెలంగాణ ద్రవ్య వినిమయ బిల్లును సభ ఆమోదిస్తుంది. ఆ రోజుతో సమావేశాలు ముగుస్తాయి.

# స్మార్ట్ రేషన్ కార్డులు!



**-ఏటీఎం కార్డు తరహాలో రూపకల్పన**
**-పీవీసీ కార్డుపై క్యూ ఆర్ కోడ్, రాష్ట్ర ప్రభుత్వ లోగో సహా కుటుంబ పెద్ద పేరు**
**-1.20 కోట్ల కార్డుల ముద్రణకు టెండర్లు ఆహ్వానించిన పౌర సరఫరాల శాఖ**
**-25వ తేదీ వరకు దాఖలుకు అవకాశం**

హైదరాబాద్, మార్చి 12 : రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. కొత్త కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులను అందించేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం మంగళవారమే టెండర్లను ఆహ్వానించగా.. 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల దాకా టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది. ఈ నెల 26న సాంకేతిక, ఆర్థిక బిడ్‌లను తెరిచి, అర్హత సాధించిన వారికి కార్డుల ముద్రణ బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం 56 పేజీలతో కూడిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్‌ను (ఆర్ఎఫ్‌పీ) టెండర్ నోటీసుతోపాటు జత చేసింది. కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు గతంలో కంటే భిన్నంగా ఉండనున్నాయి. సైజు, కార్డుపై ముద్రించే వివరాల్లోనూ పౌరసరఫరాల శాఖ పలు మార్పులు చేసింది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం ఇచ్చిన టెండర్ నోటీసులో ఆ వివరాలను పేర్కొంది. కొత్త కార్డులపై కుటుంబ పెద్ద పేరు మినహా ఎవరి ఫొటోలనూ పెట్టడం లేదు. 760 మైక్రాన్స్ మందం, 85.4మి.మీ పొడవు, 54మి.మీ వెడల్పు ఉండే పీవీసీ కార్డుపై రేషన్ కార్డు వివరాలను పొందుపర్చనున్నారు. దీని ప్రకారం కొత్త రేషన్‌కార్డు ఏటీఎమ్ కార్డు సైజులో ఉండనుంది.

## ఘనంగా నంద్యాల దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర విజేత
సూర్యాపేట ప్రతినిధి




రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాది , నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘం గౌరవ సలహాదారులు నంద్యాల దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 4 వార్డ్ రామకోటి తండా చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమము నందు క్రైస్తవ రాష్ట్ర నాయకులు బేతేస్తా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలో ఉన్న అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.వారి కొరకు సూర్యాపేట నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ జలగం జేమ్స్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమం లో గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ. డా.డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్, నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు**
**-ట్రాఫిక్ ఎస్సై సాయి రాం**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి




ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్ సూచించారు. బుధవారం సూర్యాపేట లోని రాఘవ ప్లాజా జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ...హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.హెల్మెట్లు లేకుండా వాహన నడపడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ఒక వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలిపారు. అదే విధంగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా కఠినంగా ఉంటామన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఎత్తి పరిస్థితిలో రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని తెలిపారు..కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం



అక్షర:విజేత:రఘునాథపల్లి :

రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఆరోపించారు.మండలంలోని కోడూరు గ్రామంలో బుధవారం దామెర అబ్బయ్య అధ్యక్షతన సిపిఐ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని మాట్లాడుతూ...... కోడూరు గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు,వాటర్ ట్యాంక్ శిదిలావస్థకు చేరడమే కాకుండా, కరెంటు సరిగ్గా లేక గ్రామంలో తాగునీరు సరిగ్గా రాక ప్రజలు ఇబ్బందులు పడుతూన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన పట్ల అధికారులు దృష్టి సారించాలని అయన కోరారు.గ్రామంలోని రైతులకు రైతుబంధు పూర్తిగా అమలు జరుగలేదన్నారు.రైతులు రైతుబంధు కొరకు వ్యవసాయ అధికారుల చుట్టూ,బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో,రైతులు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులకు గురవు తున్నారని అయన అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కారించాలన్నారు.అనంత రం కోడూరు గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీ వేయడం జరిగింది.సిపిఐ గ్రామ కార్యద ర్శిగా దామెర రాంచందర్,సహా య కార్యదర్శిగా జూకంటి రాంచం దర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి,పార్టీ నాయకులు గొరిగి సోమయ్య,మణికంఠ సోమయ్య, చిట్యాల రామచందర్,దాసరి కరుణాకర్,దాసరి రమేష్,కల్లపల్లి యాదగిరి, జూకంటి అంజయ్య, లచ్చుమ్మ,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం సక్సెస్

అక్షర విజేత నర్సింహులపేట

ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటిపరీక్ష వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని నర్సింహులపేట మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సిం హులపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సిం హులపేట మండల తహశీల్దార్ నాగరాజు, ఎం.పీ.డీ.ఓ కిన్నెరా యాకయ్య, ఎస్సై మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, మాజీ జడ్పీ చైర్మెన్ మెరుగు సత్యనారాయణ, పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.ఈసందర్భగా ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జానుమాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక,ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం, వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలొ 92 మందికి పరీక్షలు చేయగా 42 మంది ని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి , ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, నర్షింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ, ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి, ఐకెపి సిబ్బంది సత్యనారాయణ, మల్సూర్, సమ్మయ్య, నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ లు వెంకటలక్ష్మి, జ్యోతి, సరస్వతి,ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి, తుల్సా నాయక్,సతీష్ , సంధ్య, మంజుల, శిరీష, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను అసెంబ్లీకి రానివ్వొద్దు

**-ఢిల్లీలో మీడియాతో కాంగ్రెస్ ఎంపీలు**

న్యూఢిల్లీ, మార్చి 12 రాష్ట్ర అసెంబ్లీ, ముఖ్యమంత్రిని కించపరిచేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రాకుండా శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామ్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు.తొలుత మల్లు రవి మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగాన్ని అవమానించేలా కేటీఆర్ మాట్లాడారని తప్పుబట్టారు. కేటీఆర్ ప్రజాస్వామ్య విధానాలను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. 14 నెలలుగా అసెంబ్లీకి రాని వ్యక్తి దిశానిర్దేశం చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చామల అన్నారు. తెలంగాణను అప్పుల కుప్పగా చేసినందుకు కేసీఆర్ ప్రజలకు అసెంబ్లీ వేదికగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సమయం వచ్చినపుడు తగిన శాస్తి జరుగుతుంది : కవిత

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ%ొ% ఉద్యమ నేత, ప్రజా నాయకుడు కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కవిత తెలిపారు.మానవత్వం లేని ముఖ్యమంత్రి తన వైఖరిని మార్చుకోవాలని కవిత సూచించారు. తెలంగాణ సమాజం ఇలాంటి దుశ్చర్యలను గమనిస్తోందని, సమయం వచ్చినపుడు ఇంతకింత తగిన శాస్తి జరుగుతుందని ఆమె అన్నారు.

## 14న మద్యం షాపులు బంద్ !


రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. 14వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయనున్నారు.మద్యం సేవించిన బహిరంగ ప్రదేశాల్లో గొడవకు సృష్టిస్తే.. సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు.

### హెూలీ సందర్భంగా పోలీసుల ఆంక్షలు..

రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని%ొ% ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు. 14న ఉదయం 6 నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

# 'స్వచ్ఛ "ఖమ్మం" మంత్రి "తుమ్మల"యజ్ఞం






**-తుమ్మల సంకల్పం దిశగా అడుగులు,ఖమ్మం నగరపాలకానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ.**

**-రూ.249 కోట్లతో అండర్ డ్రైనేజ్ కి శ్రీకారం,దశాబ్దాల సమస్యలకు పరిష్కారం**

**-భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగానిర్మాణం,ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం,మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన**

అక్షర విజేత ఖమ్మం :

స్వచ్ఛ ఖమ్మం యజ్ఞం దిశగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఆకర్షణీయమైన , మురుగునీరు దుర్వాసన దోమల బెడద తదితర సమస్యలకు చెక్ పెట్టేలా ఖమ్మం నగరపాలక సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆలోచన తడువుగా అమలకు పూనుకున్నారు. తన సంకల్పానికి కేంద్రం అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ప్రజలకు మురుగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలకుపూనుకున్నారు. ఖమ్మం నగర రూపురేఖలు మారేలా అపార అనుభవం ముందుచూపు కలిగిన మంత్రి తుమ్మల సమస్యలు లేని సుందర ఖమ్మం కోసం ప్రణాళికలు చేశారు. మహా అద్భుత ఘట్టానికి ఖమ్మం నగరపాలకంలో సాయంత్రం ఐదు గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు.

**ఖమ్మం గుమ్మం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా..**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం లో బాగంగా 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ (ఊర చెరువు నుండి దంసలాపురం చెరువు వరకు), డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశారు. ఈ మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్ లైన్ లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలించుట, దంశలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం మరియు పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూ.1200 కోట్లతో ఖమ్మం నగర సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం మరియు 250 కోట్లతో వరద నీటి నివారణ డ్రైన్ లు డిపిఆర్లను ప్రభుత్వానికి అందించినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ఖమ్మం నగరపాలకంలో 17 డివిజన్లకు లబ్ధి చేకూరనుంది.

**వరదలు..మురుగునీటికి చెక్.**

ఖమ్మం నగరంలో నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని భయం భయంగా గడిపారు. ప్రజల కష్టాలను చూసిన మంత్రి తుమ్మల శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు చేశారు. వరద నీటిని , మురుగు నీటిని రోడ్లపై పారకుండా నగరానికి వరద ముంపు, మురుగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో వరద నీటికి చెక్క పెట్టవచ్చని ఆలోచించి ఈ నిర్ణయానికి పూనుకున్నారు.

**దశాబ్దల సమస్యకు శాశ్వత పరిష్కారం...**

ఖమ్మం కార్పొరేషన్ లో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ వాగులు వంకలను తలపిస్తున్నాయి. ఆ వర్షాలకు మురుగు నిరంత రోడ్లపైకి చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లడం, దోమల వ్యాప్తి చెందడంతో అపరిస్కృత వాతావరణం నెలకొంది. ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా అద్భుతంగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఈ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రోడ్లపై దుర్వాసన లేకుండా దోమల నివారణకు ఎంతగానో ఉపయోగపడనుంది. మురుగునీటి శుద్ధి కేంద్రంతో ఆ నీరు ఉపయోగంలోకి రానుంది. దీనిని పరిశ్రమలకు వ్యవసాయానికి వాడుకునే అవకాశం ఉంటుంది. అలాగే దీని నుంచి వచ్చిన వ్యర్ధాలు సైతం సేంద్రీయ ఎరువులుగా వాడుకోవచ్చు. అండర్ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలకు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో రోగాల నుంచి కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్లపై ఎక్కడా కూడా మురుగు నీరు కనిపించదు.

## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ

**-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు.**

అక్షర విజేత ఖమ్మం :

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు %స్త్రజూం://నిష్ఠుఎఝఎ.ఎఏశీబతీం.వ్రశీఐ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా కాగుల రమేష్



అక్షర విజేత: మిడ్జిల్ :


ఈ రోజు బైరంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా కాగులా రమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పట్టుకోమ్మగా ఉన్నటువంటి యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించడమే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ ముందుండి పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య,నాయకులు యాదగిరి, రమేష్ పంతులు,మల్లయ్య, సూరయ్య,పరమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## యువజన కాంగ్రెస్ భద్రాద్రి కోత్తగూడెం జిల్లా ఇన్చార్జి గా జెర్రిపోతుల అంజనీ..

అక్షర విజేత నేలకొండపల్లి



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ని భద్రాద్రి కోత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి.ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జెక్కిడి శివ చరణ్ రెడ్డి కి,మరియు తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి కి,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ భాయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు..



TELANGANA PRADESH YOUTH CONGRESS

Office: 31, Gandhi Bhavan, Nampally, Hyderabad-500001 | Mobile: +91 94572 69999 | Email: shivcharan11@gmail.com

Date: March 12, 2025

This is to notify that following State office bearers have been appointed as respective district and Cell/Department incharges of Telangana Pradesh Youth Congress with immediate effect.
Concerned District, Assembly and Mandal teams are hereby directed to coordinate with their incharges.

State Vice Presidents:

| S.No | District Name | Incharges Name | Functional Role |
|---|---|---|---|
| 1 | Secundarabad | Mittapalli Venkatesh | Research Cell Incharge |
| 2 | Rajanna Sircilla | Anksha Reddy | Cultural Cell Incharge |
| 3 | Nalgonda | Ponnam Tharun Goud | Sports Cell Incharge |
| 4 | Khammam | Deepak Pragna | Social Media Incharge |
| 5 | Komaram Bheem Asifabad | Yesupadam Thomas Sollu | Doctor Cell Incharge |
| 6 | Hyderabad | Hari Prasad Rupavath | RTI Cell Incharge |

State General Secretaries and State Secretaries:

| S.NO | District Name | Incharges Name |
|---|---|---|
| 1 | Adilabad | Almas Khan ( General Secretary) |
| | | Ammula Madhukar Yadav ( Secretary) |
| 2 | Bhadradri kothagudem | Bandiga Rakesh (General Secretary) |
| | | Jeripothula Naga Anjani Kumar (Secretary) |
| 3 | Jagitial | Peer Muneer Jabeer ( General Secretary) |
| | | Ratnam Pradeep(Secretary) |

## ఐట రీజినల్ సెక్రటరీగా మహమ్మద్ ముజీబ్ ఎన్నిక

అక్షర విజేత ఖమ్మం :



ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల రీజినల్ సెక్రటరీగా కేజీ సిరిపురం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మొహమ్మద్ ముజీబ్ ఎన్ని కయ్యారు. వారి నియామకం పట్ల పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు జిల్లాల్లో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సంఘ ఆశయాలను సాధించడానికి మరియు సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు .అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .

## మార్చి 18 నుండి 23 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలు

**-దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కిన భగత్సంగ్, రాజగురు, సుఖదేవ్ల స్ఫూర్తితో పోరాడుదాం.**

**-పోస్టర్ ఆవిష్కరణ చేసిన,పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు**

అక్షర విజేత ఖమ్మం :



దేశం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు పోస్టర్ లను బుధవారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నాటి యువత స్తుర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంఖ్యలు వేసి, యుత ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూయించకపోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ పి వై ఎల్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ పి వై ఎల్ నాయకులు లక్ష్మణ్ ప్రమోద్ శివ రాకేష్ పిడిఎస్యు నాయకులు వినయ్ యశ్వంత్ సాదిక్ పృథ్వి వెంకటేష్ ప్రసాద్ పి వెంకటేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులుఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం. కొప్పుల వేనారెడ్డి.

**- సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి



సూర్యాపేట తుంగతుర్తి కోదాడ ప్రాంతాలలో 60 సంవత్సరాల క్రితం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించుటకు సూర్యపేట మాజీ శాసనసభ్యులు ఎడ్ల గోపయ్య ఎంతో సేవ తత్పరంతో హాస్టల్స్ స్థాపించి ఉచితంగా భోజనం, వసతి, విద్య కల్పించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప విద్యాదాత ఎడ్లగోపయ్య అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు.ఎడ్ల గోపయ్య సేవలు మరువలేమని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు నేను ముందుంటానని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాపోల్ల గుడి దగ్గర గల ఎడ్ల గోపయ్య విగ్రహం దగ్గర జరిగిన ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమం మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన జరిగింది.ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈరోజే సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొప్పుల వేనా రెడ్డి ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించార ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ మాల మహానాడు సూర్యాపేట గౌరవ అధ్యక్షులు బోల్లెద్దు దశరథ , బోల్లెద్దు బుచ్చి రాములు, బోల్లెద్దు గోపయ్య న్యాయవాదులు ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ పిండిగ అశోక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్ , సూర్యాపేట్ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి ,పిడమర్తి శంకర్, వల్దాసు దేవేందర్ , నామ వేణు తదితరులు పాల్గొని ఎడ్ల గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు






# ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల ఉత్సాహం







**-25 శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకోవాలలి.**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

**-ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ తెలిపారు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్. ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ అన్నారు బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎల్లారీస్ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఫీజు చెల్లి ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్ కు సంబంధించిన ప్రోసోడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 961 మంది ఫీజు చెల్లింపులు పూర్తి చేశారని ఎల్లారీస్ క్రింద 4 కోట్ల 88 లక్షల రూపాయలు రుసుము వసూలు అయిందని, ఈరోజు 36 మంది ఫీజు చెల్లింపు చేశారని ఎల్ఆర్ఎస్ క్రింద19,66,000 రుసుము వసూలూ అయిందని కలెక్టర్ వివరించారు. మిగతా దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు లర్స్ చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రిబేటు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితువు పలికారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీలలో హెల్ప్ డస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు తమ సందేహాలను హెల్ప్ డస్కులలో సంప్రదించవచ్చు అని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్లైన్ లో సులభంగా అనుమతి లభిస్తుందని అన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని 10% ప్రాసెసింగ్ చార్జెస్ కింద తీసుకుంటారని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ స్థలాలను ఎల్. ఆర్.యస్ ఫీజులు చెల్లించినట్లయితే వెంటనే ప్రొసీడింగ్ జారీ చేస్తామని తెలిపారు. ది 26- 8 -2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ ఆర్ ఎస్ కొరకు ఒక వెయ్యి రూపాయలు చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి ఫీజులు 25% పొందాలని అన్నారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న కాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్టార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ శశికుమార్, ఆర్ఓ కళ్యాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మాదారం అంకమ్మ తల్లి ని దర్శించిన దేవాదాయ శాఖ అధికారులు.

**-జాతర సందర్భంగా గ్రామస్తుల వినతి మేరకు పరిశీలన**

**-హెూలీ నుండి మొదలుకానున్న జన జాతర**



అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో కొలువై ఉన్న అంకమ్మ తల్లి దేవాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. గత కొన్ని ఏళ్లుగా దేవాలయ ఆలయ పాలన జాతర వంటి కార్యక్రమాలు గ్రామానికి చెందిన ఒక కుటుంబం నిర్వహిస్తుందని దేవాలయానికి సుమారు రెండు ఎకరాల భూమి కూడా ఉన్నదని గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలపై స్పందించిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేశ్వరరావు నేలకొండపల్లి ఈవో శ్రీకాంత్ లు జాతర ముగిసిన తర్వాత గ్రామస్తులు భక్తులు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కార్యాలయంకు వచ్చి లిఖితపూర్వకంగా తెలియపరచాలని ఆ మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ విషయంపై అక్షర విజేత నేలకొండపల్లి ప్రతినిధి శివాజీ వివరణ కోరగా దేవాలయాన్ని సందర్శించిన మాట వాస్తవమేనని జాతర ఐదు రోజులు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందని భావించి జాతర తర్వాత పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# నేలకొండపల్లి లో ప్రసిద్ధిగాంచిన భక్త రామదాసు జన్మించిన జన్మస్థానములో

**-బౌద్ధ క్షేత్రంలో మంచినీటికి కటకట..?**

అక్షర విజేత నేలకొండపల్లి







గుక్కెడు నీళ్లు దొరకక పర్యాటకుల ఆపసోపాలు..!మంత్రులు ప్రజాప్రతినిధులు సందర్శిస్తారే తప్ప సమస్యలపై పట్టించుకోరు. ఎందుకో మరి..?ప్రసిద్ధి చెందటంతో పర్యాటకుల సందర్శన... బిక్క మొహంతో తిరిగి వెళుతున్న వైనం..?అడవిని పోలిన బౌద్ధ క్షేత్రం అభివృద్ధి జరిగేనా..?ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ప్రసిద్ధిగాంచిన పర్యటక కేంద్రంగా బౌద్ధ స్తూపం చరిత్ర పుటల్లో లిఖించబడింది. కానీ భక్త రామదాసు జన్మించిన జన్మస్థానంలో బౌద్ధ క్షేత్రానికి పర్యాటకులు వస్తూ పోతూ ఉంటారు. కానీ ప్రభుత్వ పర్యాటక శాఖ లో పొందుపరిచిన విధంగా కాకుండా ఇక్కడ భిన్నంగా ఉండటంతో పర్యాటకులు సైతం హుషారుగా వచ్చి ఉసురు మంటూ వెనుతిరిగి వెళ్ళిపోతున్న సంఘటనలు.ఇక్కడ లెక్కలేనన్ని జరుగుతూ ఉన్నాయి.బౌద్ధ క్షేత్రం పరిసర ప్రాంతాలు నిర్మానుషంగా అడవిని తలపించే విధంగా దర్శనం ఇవ్వడంతో పర్యాటకులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం మరో ఇద్దరు మంత్రులు ఇలాకాలో బౌద్ధ క్షేత్రం ఉండటం జిల్లా అదృష్టంగా భావించే పర్యటకులు కనీసం గుక్కెడు నీళ్లు లేకపోవడంతో ఉసురుమంటూ నేలకొండపల్లి కేంద్రానికి చేరుకొని దాహం తీర్చుకుంటున్న దుస్థితి తీవ్ర ఇబ్బందిని అసౌకర్యాన్ని కలిగిస్తుందని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మంచినీటి బోర్వెల్ సైతం లేకపోవడంతో పర్యటకులు కుటుంబ సభ్యులకు సందర్శిస్తే ఎండ తీవ్రత కు అల్లాడిపోతున్న పరిస్థితులు. లక్షలాది రూపాయల కరెంటు బిల్లులు సైతం పెండింగ్లో ఉండటం కూడా ఒక కారణం అని బౌద్ధ క్షేత్రంలో పనిచేసే కొందరు అంటున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్లు దూరంలోని బౌద్ధ క్షేత్రంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీళ్ల కొరతతో బౌద్ధ క్షేత్రం ప్రాంతం అడవిని తలపిస్తూ చెట్లు మొక్కలు సైతం ఎండిపోతున్న దుస్థితి నెలకొన్నది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రాంతంలో శ్రీరాముని భక్తునిగా భక్త రామదాసు కు విశేషమైన కీర్తి ప్రతిష్టలు ఉన్న నేపథ్యంలో బౌద్ధ క్షేత్రం కూడా ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతం అయినప్పటికీ పాలకులుబౌద్ధ క్షేత్రం సందర్శించిన సందర్భంలో అభివృద్ధి ప్రణాళికలు ఆచరణలో ఆమడ దూరంలో ఉండటంతో బౌద్ధ క్షేత్రం కళావిహీనంగా దర్శనం ఇవ్వటం తో పర్యాటకులు తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జిల్లాలోని డిప్యూటీ సీఎం మంత్రులు బౌద్ధ క్షేత్రానికి ఉన్న ప్రాముఖ్యతను చరిత్రను పరిగణలోకి తీసుకొని తక్షణమే బౌద్ధ క్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు జిల్లా పర్యటకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సర్పంచుల చలో సెక్రటరేట్ సందర్భంగా సర్పంచుల ముందస్తు అరెస్టు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వహిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం చలో సెక్రటరేట్ కార్యక్రమ పిలుపులో భాగంగా మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి, తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలకల యాదగిరి, దండుమైలారం మాజీ సర్పంచి రవణమోని మల్లీశ్వరి జంగయ్యని ముందస్తుగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# దేవరకొండ పట్టణంలో చోరీ కేసులో నిందితులు అరెస్ట్...




అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ మీనాక్షి ప్లాజాలో గత నెల 19న జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు. బుధవారం ఏఎస్పీ మౌనిక మీడియా వివరాలు ప్రకారం హైదారాబాద్ కు చెందిన ఇద్దరు నిందితులు చోరీకి పాల్పడి, మరో వ్యక్తి ద్వారా విక్రయించారని తెలిపారు. ఈ కేసులో వీరి ముగ్గురిని అరెస్ట్ చేసి, 20 తులాల బంగారం రికవరీ చేసినట్టు, నిందితుల్లో ఒకరిపై 70 పైగా కేసులు ఉన్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో సీఐ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీబి రోగులు పోషకాహారం, ఔషదాలు తప్పనిసరిగా తీసుకోవాలి

**-టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని, టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు.నిక్షయ్ శివిర్ ద్వారా టి బి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు.టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు.జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు.ప్రతి ఒక్కరు ఆహారం మంచిగా తీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా
# గట్టు శ్రీనివాస్ ప్రమాణస్వీకారం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట ముద్దుబిడ్డ టేకుమట్ల కన్నబిడ్డ టేకుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాసు బుధవారం నాడు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాజీ మంత్రి జానారెడ్డికి, నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డికి, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్ శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు మెటీరియల్స్ వితరణ

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.



**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :**

ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 21 వ తేదీ నుండి జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు మెటీరియల్స్ ను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు, ఎదులాపురం పాఠశాలకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ కుమారి,ఉపాధ్యాయులు జలంధర్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,నవీన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఫైర్ సేఫ్టీ పరికరాల అందజేత

## -పిఎన్ఆర్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్



**అక్షర విజేత కొండపాక**

కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలకు ఫైర్ సేఫ్టీ పరికరాలను పిఎన్ఆర్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ బుధవారం ఎంఈఓ బచ్చలి సత్తయ్యకు అందజేశారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపికైంది. పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్యనుభ్యసిస్తున్నారు. ప్రమాదవశాత్తు జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రం, శ్రీనివాస్ పాఠశాల పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం

**అక్షర విజేత ఖమ్మం:**

కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బీకాం లో కె.మానస 8. 56,ఒ.శ్రీ విద్య 8.45,జి.గోపిక 8.39, డి.శ్రీవర్షిణి 8.38, డి దేవిక 8.29, జి.కుమార్ 8.29 ఎస్.జి. పి . ఏ పాయింట్లు సాధించారన్నారు.అదేవిధంగా బీఎస్సీలో వి.సాయి మేఘన 8.35,వి గంగోత్రి 8.24,బి.శ్రీ లక్ష్మీ 8.19హరిక ఎస్.జి పి . ఏ.పాయింట్లుసాధించారని వెల్లడించారు. అదేవిధంగా బిఎ లో ఎస్.డి. సమ్రీన్ 8.42,ఎస్.కే.ఆయేషా 8.09, ఎస్.డి.ఇఫ్రీజం 7.90 పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. 2024బి25 సంవత్సరం లోనే అత్యధికం గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించిన ఏకైక కళాశాల ఆర్జేసి అని తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షణ నే కారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి








**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది.**

**-పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు.**

**-పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:**

పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు.పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు.ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి ... పన్ను చెల్లించని గృహయజమానులకు నోటీసులు జారీ చేసి జప్తు చేయండి...






**-జిల్లా అదనపు కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి .. పి.రాంబాబు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

పురపాలక సంఘము సూర్యాపేట నకు చెల్లించవలసిన ఇంటిపన్నులు,నల్లా బిల్లులు చెల్లించని గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారికీ రెడ్ నోటీసులు జారీ చేసి మున్సిపల్ జప్తు చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేసి ఇంటి నల్లా కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ మరియు సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి పి.రాంబాబు అన్నారు, బుధ వారం నాడు మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో బకాయి పన్ను ల వసూలు పై సమీక్ష సమావేశంనిర్వహించారు.100%పన్నులు వసూలు చేయనిచో సంబంధిత రెవిన్యూ అధికారులు, బిల్ కలెక్టర్ ల జీతాలు నిలుపుదలచేయుట జరుగునన్నారు..టార్గెట్ ప్రకారం రోజుకు 26 లక్షలు వసూలు చేయాలని ఆదేశించారు,సెలవు దినాలలో కూడా పన్నులు వసూలు చేయాలి అని ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వబడదు అన్నారు,వివిధ శాఖలలో పనిచేయు ప్రభుత్వ ఉద్యోగులు,విద్యా సంస్థల వారు,ఇతర బకాయి దారులు వెంటనే మున్సిపాల్టీకి పన్నులు చెల్లించాలి అని చెలించనిచో తగు చర్యలు తీసుకో బడునన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి,ఆర్.ఐ లు పాల్గొన్నారు.

# ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు ఇద్దరు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

అక్షర విజేత ఖమ్మం :

ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ దశలలో నిర్వహించిన అర్హత పరీక్షలలో తమ కళాశాలకు చెందిన ఆర్. నితిన్, ఆర్. మృధిని అత్యంత ప్రతిభను కనబరచి ఉద్యోగాలను సాధించారని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్ ద్వారా 45 మంది ఎంపిక చెయ్యగా, హెచ్. ఆర్. రౌండ్కు 4 గురు అర్హత సాధించారని, వీరిలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 4 లక్షల నుండి 6.75 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. 35 కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు తమ కళాశాల విద్యార్థులు జెన్సి ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. సూపర్ సెట్ ద్వారా నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత కఠినమైనదని, కమ్యూనికేషన్స్, ఆప్టిట్యూడ్, కోడింగ్ మరియు హెచ్. ఆర్. వంటి వివిధ దశలలోను కూడా తమ



విద్యార్థులు రాణించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ సందర్శించిన







## -జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఫిర్యాదులపై సత్వరం స్పందించి దర్యాప్తు వేగంగా చేయాలని ఆదేశించిన ఎస్పీ పోలీస్ స్టేషన్స్ సందర్శనలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, పోలీస్ స్టేషన్ నిర్వహణను, రిషెప్షన్ నిర్వహణ, ఫిర్యాదుల నమోదు పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సీసీస్ విభాగాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి దర్యాప్తు వేగంగా చేయాలని ఆదేశించారు, పిర్యాధుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట పట్టణ ఎస్సై లు ఆంజనేయులు, ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్సై సాయిరామ్, సిబ్బంది ఉన్నారు.





# మాజీ శాసనసభ్యులుఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం. కొప్పుల వేనారెడ్డి.





## - సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట తుంగతుర్తి కోదాడ ప్రాంతాలలో 60 సంవత్సరాల క్రితం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించుటకు సూర్యపేట మాజీ శాసనసభ్యులు ఎడ్ల గోపయ్య ఎంతో సేవ తత్పరంతో హాస్టల్స్ స్థాపించి ఉచితంగా భోజనం, వసతి, విద్య కల్పించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప విద్యాదాత ఎడ్లగోపయ్య అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. ఎడ్ల గోపయ్య సేవలు మరువలేమని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు నేను ముందుంటానని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాపోల్ల గుడి దగ్గర గల ఎడ్ల గోపయ్య విగ్రహం దగ్గర జరిగిన ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమం మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈరోజే సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొప్పుల వేనా రెడ్డి ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించార ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ మాల మహానాడు సూర్యాపేట గౌరవ అధ్యక్షులు బోల్లెద్దు దశరథ , బోల్లెద్దు బుచ్చి రాములు, బోల్లెద్దు



గోపయ్య న్యాయవాదులు ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ పిండిగ అశోక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్ , సూర్యాపేట్ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి ,పిడమర్తి శంకర్, వల్దాసు దేవేందర్ , నామ వేణు తదితరులు పాల్గొని ఎడ్ల గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు

# సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం..

- సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి.
- సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం.
- ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు.
- మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.

-... కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి



హెూళీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి శ్రీ.కె. నరసింహా ఐపిఎస్ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్పి తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్ధనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.సీసీ కెమెరాల నిఘా ఉన్నది, వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అని ఎస్పి తెలిపినారు.

# మాజీ సర్పంచులను ముందస్తు అదుపులోకి తీసుకున్న పోలీసులు



అక్షర విజేత కొండపాక

గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. బందారం,మర్పడగ,రాంపల్లి తదితర గ్రామాల సర్పంచులను త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని సాయంత్రం పంపించారు.

# సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ విక్రమ్ అన్న ఆశయాలను కొనసాగిస్తాం.



## -కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

పీడిత ప్రజల పక్షాన పోరాడిన కామ్రేడ్ విక్రమ్ అన్న ఆశయసాధనకై పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో విక్రమన్న (మందడి సత్తి రెడ్డి)32 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ పీడిత తాడిత ప్రజల పక్షాన ఆనేక ఉద్యమాలు చేశాడని గుర్తు చేశారు. కామ్రేడ్ విక్రమ్ అన్న సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి గా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గా అనేక సంవత్సరాలు పోరాటాలు చేస్తుంటే అది జీర్ణించుకోలేని అతివాద అరాచకవాదులు కామ్రేడ్ విక్రమ్ అన్నాను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు ఈనాడు ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. కామ్రేడ్ విక్రమ్ అన్న లాంటి దూర దృష్టి గల నాయకుల స్ఫూర్తి మనకు ఎంతో అవసరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన తరణం ఆసన్నమైనదని అన్నారు. పాలకవర్గాలు ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ, మతం పేరుతో కులం పేరుతో సంఘవిద్రోహ శక్తులను రెచ్చగొడుతూ తమ అధికారాన్ని నిలుపు కొనుటకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ప్రజలకు అలవికాని హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చినాక ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అంటున్నారే తప్ప ఆచరణలో ఏం చేయలేకపోతున్నారని విమర్శించారు. అధికారం కోసం తప్పుడు వాగ్దానాలు చేసే నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కామ్రేడ్ విక్రమ్ అన్న ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్, నవీన్ రెడ్డి, గోగుల వీరబాబు,పొన్నాల లచ్చి రెడ్డి, మల్లారెడ్డి, పద్మ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన జడ్. పి, మాజీ చైర్మెన్ మెరుగు సత్య నారాయణ



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలో ఇంద్రాకిలాద్రి పర్వతం పై వెలిసిన పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కల్యాణబ్రహ్మోత్సవాలలో భాగంగా14-03-2025న జరిగేస్వామి వారి కళ్యాణానికి దేవతమూర్తులకు కుటుంబ సమేతంగా మెరుగు విమల,సత్య నారాయణ దంపతులు,మరియు వారికుమారుడుమేరుగు భరత్ పట్టు వస్త్రాలు సమర్పించారు,ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, గౌని యాదగిరి, రోహిత్, కాస యాకయ్య,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,ఆర్చకులు పవనకుమారాచార్యులు, నందనం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సీఐ




**అక్షర విజేత కొండపాక**

కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తొగుట సిఐ లతీఫ్ బుధవారం పరిశీలించారు. పరీక్షల తీరును అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. సీఐ వెంట ఎస్సై శ్రీనివాస్ అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ బుక్స్ అందజేత




**అక్షర విజేత కొండపాక**

కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ వారు కెరియర్ గైడెన్స్ బుక్స్ బుధవారం అందజేశారు. వాటితో పాటు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల తర్వాత వారి భవిష్యత్తును నిర్ణయించుకునే విధంగా కెరియర్ గైడెన్స్ బుక్స్ఉపయోగపడతాయన్నారు. పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన ఐదుగురికి ఐదు వేల రూపాయల చొప్పున అందజేస్తామని లైన్స్ క్లబ్ ప్రతినిధులు విజయభాస్కర్, పరమేశ్వర చారి, కుమారస్వామిలు ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం పాటిస్తూ ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడం హర్షనీయం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట: సామాజిక న్యాయం పాటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ్యుల కోటాలో నలుగురు ఎమ్మెల్సీలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మిత్రపక్ష పార్టీ అయిన సిపిఐ కి ఒక ఎమ్మెల్సీ ని కేటాయించడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి బీసీ కులానికి చెందిన వ్యక్తి అయ్యుండి కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ లు సామాజిక న్యాయం పాటించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు కావస్తున్న సింహభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఏఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని ఏ రాష్ట్రంలో జరిగిన విధంగా తెలంగాణలో కులగణన చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఎమ్మెల్సీ ని బీసీకి కేటాయించక తప్పలేదు అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకే ప్రాముఖ్యతను ఇచ్చారని ఈ సందర్భంగా అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని పాటిస్తూ అమలు చేస్తుందన్నారు. 2011లో జనగణన జరిగిందని, కేంద్ర ప్రభుత్వం 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు జనగణ చేపట్ట లేదని విమర్శించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తుందని అన్నారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షునిగా సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున్ ఖర్గేని, తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సముచితమైన న్యాయం చేసిందని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి, బీసీలకు సముచితమైన ప్రాధాన్యత కల్పించడంలో డైలమాలో ఉన్నాయన్నారు.సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, యాట వెంకన్న, కర్ణాకర్,ధర్మా, తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కోడెల రాజు



**అక్షర విజేత కొండపాక**

వై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా కోడెల రాజును నియమించారు. పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా నియామకానికి కృషి చేసిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ గుప్తా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతకు ఒక మంచి అవకాశం

**-రాష్ట్ర దశ దిశను మార్చగల శక్తి యువతకు మాత్రమే ఉంది**

**-వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**

**అక్షర విజేత వర్ధన్నపేట**

రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఒక మంచి అవకాశం అని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు కోటి మందికి పైగా యువత ఉంది,అంటే రాష్ట్ర జనాభాలో 27 శాతం యువత ఉన్నారని ఈ రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని రాష్ట్ర దశను దిశను మార్చగల శక్తి యువతకు మాత్రమే ఉందన్నారు.గత పదేళ్ల కాలంలో విద్య,ఉపాధి, మౌలిక వనరుల కల్పనలో జరిగిన అలసత్వం మూలంగా యువత పాలన మారాలని అనుకున్నారని,దానిలో భాగంగానే కాంగ్రెస్ కు పెద్ద మొత్తంలో యువత మద్దతు ఇచ్చి కాంగ్రెస్ గెలుపుకు తోడ్పడ్డారని గుర్తు చేశారు.యువత కాంగ్రెస్ ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు తోడ్పడేలా కొత్త పథకాన్ని ఆవిష్కరించారని తెలిపారు.ఒకవైపు యువతకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం క్రమ బద్ధంగా జాబ్ క్యాలెండర్ ద్వారా నోటిఫికేషన్ లు ఇస్తూ,ఉద్యోగ నియామకాలు చేస్తూనే,మరోపక్క నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై ఒక్కొక్కరికి రూపాయలు 3 లక్షల చొప్పున 5 లక్షల మందికి అర్హులైన నిరుద్యోగులకు 6000 కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం కోసం కేటాయించడం హర్షణీయం అన్నారు.కోటి ఆశలతో పాలన మారాలని కలలుగన్న యువతకు ఇది ఒక చక్కని అవకాశంగా భావిస్తున్నారని అన్నారు.మార్చి 15 నుంచి దరఖాస్తులు మొదలు కాబోతున్నాయని అర్హత కలిగిన వాళ్లు




దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఒకవైపు ఉద్యోగాల కోసం పోటీ పడుతూనే ఈ ఉపాధి అవకాశం కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉద్యోగం, ఉపాధి ఏదైనా ఒక మార్పు కోసం జరిగే ప్రయత్నంలో యువత భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు సంఘీభావం తెలిపిన,బిజెపి జనసేన

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఇటీవల ఎస్సీ వర్గీకరణ జీవో ఆమోదం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే దానిలో కొన్ని కులాలకు అన్యాయం జరుగుతుందని గ్రహించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ ఈనెల 10 నుండి అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని ఆయన తమ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు బుధవారం స్థానిక మండల కేంద్రమైన ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్ష న్యాయమైందని వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు, గరికపాటి పురుషోత్తం,జనసేన నాయకులు మిరియాల నాగేశ్వరరావు,దీక్షా శిబిరం వద్దకు వెళ్లి ఎమ్మార్పీఎస్,ఎంఎంఎస్పీ నాయకులకు పూలదండలేసి తమ సంఘీభావం తెలిపారు.ఏబిసి మూడు గ్రూపులుగా కాకుండా ఏ బి సి డి నాలుగు గ్రూపులుగా విభజించి అన్ని ఉపకులాలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.అనంతరం కూరపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి 59 ఉప కులాలకు సమన్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నించకుండా గ్రూప్ వన్, గ్రూప్ టూ,గ్రూప్ త్రీ నియామక ఫలితాలను ప్రకటించడం మాదిగలను వంచించటమేనని



ఎమ్మార్పీఎస్ నాయకులు మండి పడ్డారు .జరగబోయే మంత్రివర్గ విస్తరణలో భాగంగా మాదిగ సామాజిక వర్గానికి కీలకమైన రెండు మంత్రి పదవులు కేటాయించాలని డాక్టర్ సమీ అత్తర్ నివేదికలోని లోపాలను సవరించి ఆ జీవోకు చట్ట పద్ధతి కల్పించి ఉద్యోగ నియమకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఎంఎస్పి మండల అధ్యక్షులు గట్టిగొండి కిషోర్ మాదిగ,పల్లె కంటి సుధీర్ మాదిగ,ఆరుకుట్ల బాబురావు మాదిగ,సగ్గుర్తి ముత్యాలరావు మాదిగ, దేవరకొండ ఏసు మాదిగ,రత్న మాదిగ,లంక బాబురావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చ జరిపి పరిష్కరించాలి.

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం.**

**-మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై.స్వప్న.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం:-**

తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల పెండింగ్ బిల్లుల గురించి అసెంబ్లీలో చర్చకు తీసుకొచ్చి పరిష్కారం చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాల గురించి అసెంబ్లీలో చర్చకు తీసుకొచ్చి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని బుధవారం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు బిల్లులు, వేతనాలు రాక కార్మికులు అనేక ఇబ్బందులపాలవుతున్నారని అన్నారు. 6 నెలల నుండి బిల్లులు, వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్ బిల్లులు వేతనాల కోసం ధర్నాలు చేసిన ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం



పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే అధికారం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచినా బిల్లులు వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు.ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తానని చెప్పారు. ఇప్పటికీ 15 నెలల కాలం అవుతున్న వాటి గురించి మాట్లాడడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు వేతనాల గురించి తమ పార్టీ ఇచ్చిన హామీల నిలపెట్టుకునెలా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నవనీత, స్వరూప, మంజుల, స్వరూప, మంగమ్మ, అనిత, రాధ, బాలమని, అనిత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసు లో ఎస్సీ , ఎస్టీ కోర్టు వెల్లడించిన తీర్పును మేము స్వాగతిస్తున్నాయి



**-మాదిగ న్యాయవాదుల కో ఆర్డినేషన్ కమిటీ ఖమ్మం జిల్లా**

**అక్షర విజేత ఖమ్మం :**

2018వ సంవత్సరం నల్లగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన కులంకార మరణహోమం సంఘటన దళితుడైన ప్రణయ్ అగ్రవర్ణ కులానికి చెందిన అమ్మాయి అమృతను ప్రేమ వివాహం చేసుకున్నాడని అమృత తండ్రి మారుతీ రావు సుపారి ఇచ్చి సుభాష్ మరికొందరు కలిసి పథకం ప్రకారం అతికిరాతంగా ప్రణయ్ ను నరికి చంపారు .



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ప్రణయ్ హత్య కేసు నిందితులకు కోర్టు శిక్ష విధించింది . ఏ2గా ఉన్న సుభాష్ కు ఉరిశిక్ష , మిగిలిన ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ , ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది . ఈ తీర్పును మాదిగ న్యాయవాదుల కోఆర్డినేషన్ కమిటీ ఖమ్మం జిల్లా తరపున స్వాగతిస్తున్నామని తెలిపారు . ఈ హత్య తర్వాత చాలా పరువు హత్యలు జరిగాయి . వారందరికీ ఈ తీర్పు కనువిప్పు అవుతుందన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తేళ్ళూరి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు చేకూరి ముక్తేశ్వరావు , ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు , జాయింట్ సెక్రెటరీ కందుల ప్రసాద్ రావు , కోశాధికారి నార్లపాటి అరుణ్ కుమార్ , కల్చర్ కన్వీనర్ పమ్మి రవి , గౌరవ సలహాదారులు బివి రాఘవులు , బొమ్మెర రామ్మూర్తి , బొడ్డు రాములు , సభ్యులు కె యాకోబు , వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో మూడవరోజు మహోత్సవాలు







**అక్షర విజేత ఖమ్మం:**

పదవ డివిజన్ చైతన్య నగర్ ఎన్టీఆర్ బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్తా ( అయ్యప్ప స్వామి) దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు బుధవారం ఉదయం మహాగణపతి హోమం, సుకృత హోమం, అద్భుత శాంతి హోమం, గాయత్రి హోమం , సుదర్శన హోమాలు తంత్రి తక్కే కోరమంగళం దామోదరన్ నంబూద్రి, మేల్ శాంతి పాకతిలం నారాయణన్ నంబూద్రి మరియు కేరళ నుంచి విచ్చేసిన 21 మంది నంబూద్రి స్వామివార్లు వేద పట్టణంతో తాంత్రిక పూజా విధానంలో కనుల విందుగా హోమాలు నిర్వహించారని ఆలయ అధ్యక్షులు మేకల హనుమంతరావు తెలిపారు ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలలో భాగంగా గురువారం అంకురపూజ, నా శాంతి హోమం, అయ్యప్ప గాయత్రి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు బుధవారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పదవ డివిజన్ కార్పొరేటర్ చావ మాధురి నారాయణరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాసతీష్, సభ్యులు అట్లూరి మధు, టి. వి. పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరావు, వల్లభనేని రామారావు, ఆలస్యం నారాయణరావు, పాపినేని రామారావు, వేజెండ్ల రవీంద్రబాబు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జీవన పునర్నిర్మాణ కార్యక్రమం

## - వేల్స్ పార్గో ఆర్థిక సహకారంతో 29 కుటుంబాలకు చేయూత

**అక్షర విజేత నర్సింహులపేట**

గత సెప్టెంబర్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని ఆకేరు వాగు ఉప్పొంగి, ఫకీర తండా జలదిగ్బంధంలో 6 ఫీట్ల లోతు నీళ్లలో చిక్కుకొని, పశుపక్షాదులు, గృహోపకరణాలు, సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలోఉన్న తండావాసులకు దయార్థ హృదయం గల మానవతావాదులు తమకు తోచిన విధంగా ఉడతా భక్తిగా తమ ఉదారతను చాటుకున్నారు. తమ జీవనో ఉపాధి తలక్రిందులై దిక్కుతోచని స్థితిలో దుర్భర జీవనం కొనసాగిస్తుండగా, చీకటిలో చిరు దీపం వలె మీకు నేనున్నానంటూ ఈ ప్రాంతవాసి ఉమ్మడి వరంగల్ జిల్లా,జడ్పీ మాజీ చైర్మెన్ మేరుగు సత్యనారాయణ కుమారుడు, యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ ఇంటర్నేషనల్, స్వచ్ఛంద సంస్థ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్, వేల్స్ పార్గో ఆర్థిక సహకారంతో ఫకీరతండ వాసుల జీవన పునర్నిర్మాణం కొరకు సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో 29 కుటుంబాలకు వివిధ రకాల వస్తువులు, అందించారు. 17 కుటుంబాలకు వంట సామాగ్రి మరియు దుస్తులు,6 కుటుంబాలకు పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను పునర్నిర్మించడం జరిగింది,6 కుటుంబాలకు జీవనోపాధి కొరకు నాలుగు చక్రాల తోపుడు బండ్లు, మరియు కుట్టు మిషన్లు, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయం



ఆవరణలో బుధవారం రోజున పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాని కి,ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహశీల్దార్ నాగరాజు, ఎం.పీ.డీ.వో కిన్నెర యాకయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న మెరుగు భరత్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఇంటర్నేషనల్, మేనేజర్, కందూరి రాములు, ఏర్పుకొండ సతీష్, సూర్య ప్రసాద్, సీసీ బీముడు, పకీర తండ మాజీ సర్పంచ్, తండావాసులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధస్సు, గ్రీన్ ఎనర్జీ నూతన ఆవిష్కరణలపై దృష్టి పెడితే ఉపాధి అవకాశాలు.






## -సిద్ధార్థ ఇంజనీరింగ్ కలాశాలలో జాతీయ సదస్సులలో డీఆర్డీఓ శాస్త్ర వేత్త మురళి మోహన్ గాదె.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నంలో గల సిద్ధార్థ ఇంజనీరింగ్ కలాశాలలో బుధవారం నిర్వహించిన జాతీయ సదస్సులలో ముఖ్య అతిథి డీఆర్డీఓ శాస్త్ర వేత్త మురళి మోహన్ గాదె పాల్గొన్నారు. డిగ్రీల సంపాదన కంటే నైపుణ్యాలు, ప్రతిభ యొక్క ప్రాముఖ్యతను, విద్యా రంగంలో దీర్ఘకాలిక విజయానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, అవసరమైన సామర్థ్యాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. విద్యా నైపుణ్యానికి సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు పరిశీలిస్తూ ఐటీ నుండి కృత్రిమ మేధస్సు, గ్రీన్ ఎనర్జీ మొదలగు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెడితే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఇబ్రహీంపట్నం శివారులో గల సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి సాంకేతిక సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శేఖర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి.భగత్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేధస్సును ఇస్తాయని చెప్పారు వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్, ఇంజనీరింగ్ విభాగంలో, అర్డునో ఆధారిత సోలార్ ట్రాకింగ్ సిస్టమ్ రోజంతా సూర్యుని కదలికను అనుసరించడానికి సౌర ఫలకాల స్థానాన్ని స్వయంచాలకంగా సర్దుబాటు చేయడం ద్వారా సౌర ఫలకాల సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది సూర్యరశ్మి తీవ్రతను గుర్తించడానికి గరిష్ట శక్తి శోషణ కోసం ప్యానెల్ కోణాన్ని సర్దుబాటు చేయడానికి ఆర్డునో యునో, లైట్ సెన్సార్లు, సర్వో మోటార్లను ఉపయోగిస్తుంది. రియల్-టైమ్ క్లాక్ మాడ్యూల్ ఖచ్చితమైన ట్రాకింగ్‌ను నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగం నందు ప్రధానంగా ప్రాజెక్ట్ ఎక్స్పో నందు ప్రదర్శించిన రోబో లైన్ ఫాలోవర్, ల్యాండ్ స్లైడింగ్ అలారం సిస్టం, గో కార్టింగ్ విద్యార్థులందరినీ ఎంతగానో ఆకర్షించినాయి. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్ ప్రదర్శించడం జరిగింది. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు “డిఎన్ఏ ఆస్ స్టోరేజ్ డివైస్” ప్రాజెక్ట్ నందు,నేటి డిజిటల్ ప్రపంచంలో, భారీ మొత్తంలో డేటా ఉత్పత్తి అవుతుండటం వలన సమాచారాన్ని నిల్వ చేయడం, ఆర్కైవ్ చేయడం, సంరక్షించడంలో సవాళ్లు ఎదురవుతాయి. సాంప్రదాయ నిల్వ పద్ధతులను ఉపయోగించడం ద్వారా డేటా యొక్క వేగవంతమైన పెరుగుదలను నిర్వహించలేక పోవచ్చు, దాని దీర్ఘకాలిక భద్రతను నిర్ధారించలేకపోవచ్చు. దీనిని పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలు ఉద్భవించాయి. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డా.వెంకటేశం మారగొని, డా.లక్ష్మీదేవి, ప్రొఫెసర్ నర్సింహ రెడ్డి, ఎచ్ వో డి లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే




**అక్షర విజేత ఖమ్మం:**

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష, రఘునాధపాలెం ఎంజేపీటీబీ బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఎస్సై రైటింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరిచినందుకు స్కూల్ హెడ్మాస్టర్ పి.సంజీవరావు, పి ఈ టి డి. క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి కి పితృ వియోగం

**అక్షర విజేత కొండపాక**

డిసిసిబి చైర్మన్ చిట్టీ దేవేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి (80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురై మృతిచెందగా కొండపాకలోబుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. రాంరెడ్డి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, తొగుట సీఐ లతీఫ్ , ఎస్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు.

# అభివృద్ధిని చూసి మతిభ్రమించి మాట్లాడుతున్న బారాస నాయకులు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**



మిగులు బడ్జెట్ తో ప్రభుత్వాన్ని ఏలమని ప్రజలు 2014లో బారాసకు అప్పగిస్తే, కొంతమంది స్వార్థపరులకు లబ్ధి చేకూరే విధంగా పథకాలు కట్టబెట్టుకొని మిగిలిన వాళ్లను గాలికి వదిలేసి కుప్పల తెప్పలుగా అప్పులు రాష్ట్రంగా మార్చి అదే అభివృద్ధి అనుకోని భ్రమలో తిరుగుతున మీరా మాట్లాడేది, బారాస నాయకుల్లారా కళ్ళు ఇప్పారుగా తెరిచి చూడండి అభివృద్ధి అంటే ఏంటో కనబడుతుంది. బుధవారం మధిరవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసరావు ఓ ప్రకటనలో మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు చర్యలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేస్తున్నారని దానిలో భాగంగా ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ఇంద్రమ్మ ఇల్లు,500 వంటగ్యాస్, రైతు రుణమాఫీ,రెండు లక్షలు వరకు రైతు భరోసా, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్నవోడ్లకులకు బోనస్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న పథకాలు మీకు కనబడటంలేదా?ప్రజాభివృద్ధి పథకాలను చూడలేక అవాక్కులు చేవాక్కులు పేలుతు బారాస నాయకులు బురదజల్లే ప్రయత్నంలోఉన్నారని ఇకనైనా ఆ భ్రమలో నుండి బయటకు వచ్చి ప్రజాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన భారత రాష్ట్ర సమితి నాయకులకు విజ్ఞప్తి చేశారు

# తెలంగాణ మున్సిపల్ యూనియన్ సెంట్రల్ ఫోరమ్ డైరీ ఆవిష్కరణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కొమురంభీం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కార్యాలయ సిబ్బందితో ఆస్తి పన్ను, నీటి పన్ను వసూలు, ఎల్ఆర్ఎస్ లపై సమావేశం నిర్వహించారు. అనంతరం తెలంగాణ మున్సిపల్ యూనియన్ సెంట్రల్ ఫోరమ్ డైరీని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కమీషనర్ ఎస్ అంజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె నారాయణ, సెక్రటరీ మొహమ్మద్ రఫీక్ అహ్మద్, యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎఫ్పీఓ పై కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ మండలం ధరిగాం పారెస్ట్ చెక్ పోస్ట్ కెనాల్ దగ్గర బట్టుపల్లి గ్రామం ఉపాధి హామీ కూలీలను ఎఫ్పీఓ రవి ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. బుధవారం ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలను ఫారెస్ట్ అధికారులు భయభ్రాంతులకు గురిచేశారని కాగజ్ నగర్ ఎంపీడీఓ తెలిపారు. ఆడవాళ్లని కూడా చూడకుండా బూతులు తిడుతూ దౌర్జన్యంగా వ్యవహరించి బైక్ తాళాలు లాక్కున్నారన్నారు. బాధిత కూలీలు పీఎస్ లో ఫిర్యాదు చేశారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్.



**అక్షర విజేత కొండపాక**

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన బైరి శంకర్,కుకునూరుపల్లి మండలానికి విచ్చేసిన సందర్భంగా బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం కుకునూరు పల్లి మండలంలో పెద్దమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు బైరి శంకర్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, కుకునూరుపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు హిందూ సోదరులు పాల్గొన్నారు.

## రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి ఉర్దూ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణి



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:**

అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్బంగా వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు మాట్లాడుతూ విద్యార్థులు పట్టు దలతో విజయతీరాలను చేరే వరకు నిర్విరామంగా కృషి చేయాలని క్రమం తప్పకుండ శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని విద్యార్థులు కష్ట పడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నొమన్ అర్షద్ హెల్ప్ వీల్ పొండేషన్ వ్యవస్థపకులు అతీష్ కుమార్, ఆరిఫ్ పారిక్, ఉపాధ్యాయులు సయ్యద్ అర్షియా తదితరులు ఉన్నారు.



## ప్రజాపక్షం విలేకరి ని పరామర్శించిన -టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర హెల్త్ కన్వీనర్



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

మండల ప్రజాపక్షం సీనియర్ జర్నలిస్ట్ మేకల నాగరాజు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఎడమ కాలు కండరాల నొప్పి కి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర హెల్త్ కన్వీనర్ రాజేష్ యాదవ్ బుధవారం నిమ్స్ ఆసుపత్రి లోని న్యూరాలజీ మిలీనియం బ్లాక్ ఫోర్త్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 59 లో ఆయన పరామర్శించారు. మొదట యశోద హాస్పిటల్, సికింద్రాబాద్ కేర్ ఆస్పటల్ బంజారా హిల్స్ లో చేరగా టీయూడబ్ల్యుజేఐజేయు రాష్ట్ర హెల్త్ కన్వీనర్ రాజేష్ యాదవ్, టీయూడబ్ల్యూజే ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ ప్రజాపక్షం ఖమ్మం జిల్లా బ్యూరో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు సూచనల మేరకు నిమ్స్ ఆస్పత్రిలో చేరి జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా సుమారు 5 లక్షల రూపాయల చికిత్సను అందించేందుకు ఖైరతాబాద్ లోని జర్నలిస్టులకు కేటాయించిన నమోదు కార్యాలయంలో ఆమోదం చేయించి మెరుగైన వైద్యం కోసం ఆరోగ్య శాఖ మంత్రి స్థానిక మంత్రులతో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు నిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంతో న్యూరాలజీ డాక్టర్లతోమాట్లాడి చికిత్స అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల కోసం అనునిత్యం పోరాడేది టీయూడబ్ల్యూజే ఐజేయు అని మరోసారి నిరూపించారు. వారికి ప్రజాపక్షం రిపోర్టర్ మేకల నాగరాజు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# నిరంతరం ప్రజా సమస్యల కోసం పని అమీన్ పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్








**అక్షర విజేత పటాన్చెరువు**

అమీన్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా గా ఐదు సంవత్సరాలు అవకాశం కల్పించిన ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటానని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీ 12వ వార్డులోని జయలక్ష్మి నగర్ ఫేస్ 2 కాలనీవాసులు ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నరసింహ గౌడ్ కు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ కాలనీ ప్రజల మౌలిక వసతుల కోసం వారి సమస్యలే లక్ష్యంగా నిరంతరం పనిచేశానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి నగర్ ఫేస్కా 2 లనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు యల్ జీ 55" 4 టి వి ని అందజేసిన జామిని గ్రామస్తులు





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :**

జైనథ్, సాత్నల మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామమైన జామిని గ్రామస్తులు ప్రాథమికోన్నత పాఠశాలకు ఆరువై వేల విలువైన యల్ జీ ఆన్ డ్రైయిడ్ యల్ ఈ డి 55" (4%ఖ%) టి వి ని జామిని గ్రామస్తులు మరియు విడిసి కలిసి జిల్లా విద్యాధికారి ప్రణిత, మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ యాదవ్ లకు అందజేశారు.విద్యార్థులకు దృశ్య, శ్రవణ, విజ్ఞానాల అభివృద్ధికై బహుకరించారు.జిల్లా విద్యాధికారి శ్రీమతి ప్రణిత మాట్లాడుతు డిజిటల్ తరగతులను టి వి ద్వారా బొమ్మలతో కూడిన నీతి కథలు, పాఠ్యంశాలు, టి వి లో వచ్చే దృశ్యాలు కన్నులతో చూడడం, చెవులతో వినడం ద్వారా విద్యార్థుల మెదల్లో విన్న విషయం ఎప్పటికి నిక్షిప్తమై ఉంటుందాని అన్నారు.విద్యార్థులకు డిజీటల్ తరగతుల ద్వారా దృశ్య, శ్రావణ నైపుణ్యం పెంపొందించుకునే సౌకర్యార్థం 60,000 రూపాయల విలువైన యల్ జీ 55" (4%ఖ%) టి వి ని గ్రామస్తుల ఆర్థిక భాగస్వామ్యంతో పాఠశాలకు అందజేయడం అభినందనీయం, ఆదర్శనీయం అని అన్నారు. గిరిజన గ్రామంలో భాషా సమస్య ఉంటుంది కావున దృశ్య, శ్రావణం ద్వారా భాషా సమస్యలకు సులువుగా, సులభంగా పరిష్కారం లభిస్తుందనీ అన్నారు. ప్రభుత్వ బడికి సహాకారం అందించడం, నిరంతరం అభివృద్ధికి కృషి చేయడం, ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా ఉండటం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆశ కిరణం అని అన్నారు. విద్యార్థులు చదువుల్లో ఆట,పాటల్లో ముందుండాలని అన్నారు. గ్రామస్తుల సమిష్టి నిర్ణయం, పాఠశాల పురోభివృద్ధికి నాంది అని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గ చూపుతున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతాం చేయడానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. గిరి పుత్రులను విద్యా కుసుమాలుగా, మట్టిలో మణిక్యాలుగా వెలికి తీయలని ఉపాధ్యాయులను కోరినారు.ఆదివాసీ పిల్లలకు, అక్షరమే ఆయుధం కావాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణ కల్ప వృక్షం కావాలని అన్నారు. విద్యార్థుల్లో వినూత్న,సృజన్మాక బోధన పద్దతులతో నూటికి నూరు శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరు అయ్యేటట్టు ప్రయత్నం చేస్తూ,ప్రైవేట్ బడులకు ధీటుగా క్రమశిక్షణ, విద్యా బోధన చేస్తున్నా ఊరు మెచ్చిన ఉపాధ్యాయులకు జామిని గ్రామస్తులు, మహాజన్ మరియు వి డి సి సభ్యులు శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు కార్యక్రమానికి వచ్చిన అతిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దేవుబాయి, మహా జన్ కృష్ణ,మాజీ సర్పంచ్ పెందుర్ మోహన్, మేడిగుడ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే, నారయణ,జ్యోతి, జయశ్రీ, లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనహిద్, అనుసూయ, పోచ్చిరాం, నైతం సోము,కాశీరాం, ధర్మ, బహుదుర్, రామకృష్ణ, విఠల్, యశ్వంత్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్యోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి చాత్తాద శ్రీ వైష్ణవ ఆచార సాంప్రదాయ ప్రకారం, స్వామివారి ఆలయంలో సంవత్సర కాలంలో జరిగినటువంటి వివిధ లోపాల దృష్ట్యా వాటి ప్రాయశ్చితార్థం మూడు రోజులు పవిత్రోత్సవాలు ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం



నిర్వహించారు,ముగింపు రోజు అర్చకులు ఆంజనేయ స్వామి వారిని, ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు ఉదయం నుంచి ఉత్సవమూర్తులకు స్వామివారికి క్షీరాభిషేకం,సహస్రనాగవల్లి, దళఅర్చన, పట్టు వస్త్రాలంకరణ,దివ్య ప్రబంధ పారాయణం, హవనము,పూర్ణాహుతి,దేవత ఉద్యాసనం, వరిత్రధారణ,మహాదాశీర్వచనం,పండిత సన్మానం నిర్వహించారు.ఆలయ అధికారులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.









# ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**అక్షర విజేత ఖమ్మం:**

చైతన్య నగర్ లో అమృత్ పథకంలో భాగంగా 249 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ– చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరు నెలల క్రితం మున్నేరు 36 అడుగులు ఎత్తులో ఖమ్మం లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది.వర్షపు వరద నీరు డ్రైనేజ్ నీరు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా ట్రీట్ మెంట్ ప్లాంట్ కు తరలింపు,పైప్ లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి,వర్షాకాలం నాటికి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి,గత పాలనలో ఖమ్మం లో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది.ప్రశాంతత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి,పోలిసులు శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దు.ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఉన్న పేదలకు ప్రత్యామ్నాయం గా ఇళ్లు సర్దుబాటు చేశాకే తరలించాలి.భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో అభివృద్దే ధ్యేయంగా నా రాజకీయ జీవితం, అని తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగించారు.

# టీయూడబ్ల్యుజే (ఐజేయు) కమిటీని రద్దు చేయాలి.

**-రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యుజే సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్**
**-ఏకపక్షంగా కమిటీని వేయడం అన్యాయం.**
**-రాష్ట్ర కమిటీని పక్కదారి పట్టించిన శ్రీకాంత్ రెడ్డి.**
**- మాజీ మంత్రి పీఆర్వోను జిల్లా అధ్యక్షుడిగా చేయడం సిగ్గుచేటు.**
**-పదవి, మార్పు ఎజెండాగా టీయూడబ్ల్యుజే రంగారెడ్డి జిల్లా మహాసభ.**
**-కమిటీ రద్దు చేయకపోతే ప్రత్యామ్నయం చూసుకుంటాం.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -**

మాజీ మంత్రి పీఆర్వోను టీయూడబ్ల్యుజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సిగ్గుచేటని, జిల్లా టీయూడబ్ల్యుజే నూతన కమిటీని పునః పరిశీలించి వెంటనే రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్ లు రాష్ట్ర కమిటీకి సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యుజే సంఘానికి చెందిన జిల్లా జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో సీనియర్ జర్నలిస్టు రఘుపతి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్యుజే రంగారెడ్డి జిల్లా మహాసభ ఏకపక్షంగా, నియంతృత్వ పోకడలతో జరిగిందని విమర్శించారు. ఒకే వర్గానికి పెద్దపేట వేస్తూ ఒక ప్రాంతానికి, మరికొంత మంది జర్నలిస్టు నాయకుల అనుచరులకు పదవులు కట్టబెడుతూ అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. ఓ బీఆర్ఎస్ మాజీ మంత్రి పీఆర్వో సలీంను నూతన కమిటి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సిగ్గుచేటన్నారు. ఎంతోమంది జర్నలిస్టులు దీనిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గతంలో అప్పటి ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేఖ కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా తాము స్పందించామని, రాష్ట్ర స్థాయి నాయకులు దేవులపల్లి అమర్, విరాహత్ అలీ, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి లాంటి నాయకుల పిలుపుకు శిరసావహించి ఎన్నో కార్యక్రమాలలో పాలు పంచుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నో కష్ట నష్టాలను జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఖుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, తాండూరు, రాజేంద్రనగర్, చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, ఎల్బీనగర్ తదితర నియోజకవర్గాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ రెడ్డిని సుదీర్ఘంగా పదేళ్లపాటు జిల్లా అధ్యక్షునిగా నియమించినప్పటికీ తాము సహకరించామని అంతకుముందు వెంకట్ రెడ్డికి కూడా సహకరించామని ఇప్పుడు మరోసారి ఓసి వర్గానికి చెందిన సలీం ఏకపక్షంగా రాత్రిపూట ఎన్నుకున్నారని, సీనియర్ జర్నలిస్టుల సూచనలు సలహాలు తీసుకోకుండా నియమించడం సబబు కాదన్నారు. శ్రీకాంత్ రెడ్డి నియంతృత్వ పోకడలతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులను గ్రూపులుగా విభజించి పాలించారని, వాస్తవాలు తెలియకుండా రాష్ట్రస్థాయి నాయకులను పక్కదారి కూడా పట్టించారని విమర్శించారు. శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులకు, తనకు తాబేదార్లుగా ఉన్న వారిని సంఘంలో నియమించుకొని తన వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉన్న వారిని కమిటీ పదవుల్లో నియమించారని తీవ్రంగా ఆరోపించారు. యూనియన్ లో ఏళ్ల తరబడి పనిచేసిన సీనియర్ జర్నలిస్టులకు సన్మాన సత్కారాలు లేకుండా నిన్న మొన్న ఈ రంగంలో అడుగుపెట్టిన వారిని కూడా అందలమెక్కించి సన్మానాలు చేయడం విడ్డూరంగా ఉందని, ఎంతో మంది జర్నలిస్టులు దీనికి బాధపడ్డారన్నారు. శ్రీకాంత్ రెడ్డి స్వార్ధ బుద్ధితో ఆయనకు అనుకూలంగా ఉన్న ఓ మాజీ మంత్రి పీఆర్వోగా పనిచేసిన సలీం అనే వ్యక్తిని నేడు అధ్యక్షుడిగా నియమించడం తగదన్నారు. నిన్న జరిగిన మహాసభలో నూతన కమిటీ విషయంలో వాయిదా వేస్తున్నట్లు చెప్పిన రాష్ట్ర నాయకులు రాత్రికి రాత్రే తమకు అనుకూలంగా ఉన్నవారిని కమిటీలో వేయడం సిగ్గుచేటన్నారు. దీనివల్ల యూనియన్ కు చెడ్డ పేరు వచ్చిందని అన్నారు. దేవులపల్లి అమర్, విరాహత్ అలీలు ఈ కమిటీ ఎర్పాటు పట్ల పునఃపరిశీలన చేసుకోవాలని, ఈ కమిటీని రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేకపోతే మెజార్టీ జర్నలిస్టులు ప్రత్యామ్నాయ పరిస్థితులు చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇది మహాసభగా భావించడం లేదు – సీనియర్ జర్నలిస్టు గణేష్. శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్ల్యుజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా మహాసభను తాము ఓ జర్నలిస్టు మహాసభగా గుర్తించడం లేదని సీనియర్ జర్నలిస్టు గణేష్ వ్యాఖ్యానించారు. కేవలం పదవి, మార్పు ఎజెండాతో సభను నిర్వహించారని విమర్శలు గుప్పించారు. జిల్లా మహాసభల సందర్భంగా కార్యవర్గంలోని సభ్యులకు సరిగ్గా ఆహ్వానాలు కుడా లేవని ఆరోపించారు. పగలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, రాత్రి కమిటీలను వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. టీయూడబ్యుజేలో ఏనాడు చర్చలు ఉండవని, సమన్యాయం అందరి పట్ల ఉండదని అంతా ఏకపక్షంగానే జరుపుకుంటారని ఆరోపించారు. అనైతికంగా వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా కొందరు ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీనియర్లను పట్టించుకోరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మంది నాయకులకు తమ సమస్యలు విన్నవించామని, వారికి మీడియా పరంగా సహకరించామని, సీఎం నుండి ఎమ్మెల్యేల దాకా తాము సహకరించినందుకు ప్రభుత్వం ఏర్పాటయ్యిందని, కనీసం జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం మంత్రులను, ఎమ్మెల్యేలను ఎవరినీ కూడా మహాసభకు ఆహ్వానించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలకు మహాసభ ద్వారా ప్రజా ప్రతినిధులు వచ్చి ఉంటే పరిష్కారం దొరికేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిశ సురేష్, చంద్రశేఖర్, రాచల్లపల్లి నర్సింహ్మా, దరువుల శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం చెరువు కట్టపైన కుమ్మరుల దైవమైన కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కట్టపైన మొల్లమాంబ విగ్రహ దాత ఆడాల గణేష్ విగ్రహాన్ని 50 వేల రూపాయలు పెట్టి తన స్వంత డబ్బులతో ఇప్పించడం జరిగింది. నేడు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కుమ్మర సంఘ కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ హాజరవుతున్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాలుగు మండలాల కుమ్మర సంఘం పెద్దలు, యువకులు, కుల బాంధవులందరూ నేడు ఉదయం 8:00 గంటలకు ఈ కార్యక్రమానికి హాజరు కాగలరని విగ్రహ దాత అయినటువంటి కుమ్మర సంగం రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు ఆడాల గణేష్ కోరారు.

## నూతన సీసీ రోడ్లు ప్రారంభించిన ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క చొరవతో బుధవారం నాడు 3 సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కి కాసిందేవిపేట గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, జిల్లా నాయకులు, గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రదీప్, పిఎసిఎస్ డైరెక్టర్ ముసిక రమేష్ ,మైనారిటీ జిల్లా నాయకులు అజ్జు , నాయకులు సంపత్ రావు, ఐలుమల్లు,చంద్రమొగిలి,ఐలయ్య,సుధాకర్,రమేష్,రవి, సంపత్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీని వినియోగించుకోవాలి.

## -సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు






**అక్షరవిజేత మహబూబాబాద్**

జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎల్ఆర్ఎస్ రాయితీని25శాతం వరకు తగ్గిస్తున్నట్టుగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీని ప్రజలకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ప్రజలకు అవగాహన కల్పిస్తూనటువంటి సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు మాట్లాడుతూ మార్చ్ మార్చి31వరకు ప్రభుత్వ25శాతం రుసుము రాయితీ కల్పించడం జరిగింది.లేఔట్ లేకుండా కొన్ని ప్లాట్లు అమ్మి ఇంకా మిగిలిన ప్లాట్లు అమ్ముకోకపోని2020లో ఎవరైతే ఎల్ఆర్ఎస్ అప్లై చేశారో వారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు ఎల్ఆర్ఎస్ కట్టి 25శాతం రాయితీ కూడా పొందే అవకాశం ఉంది.కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొగలరు.దీనివల్ల ప్రజలు బ్యాంకు లోను సదుపాయం కూడా పొందే అవకాశం ఉంటుంది.కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన 25శాతం రాయితీని పొంద్ది ఎల్ఆర్ఎస్ కట్టుకోగలరు.ప్రజలకు సబ్ రిజిస్టర్ కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి అందరూ ఉపయోగించుకోగలరని జిల్లా వాసులకు సబ్ రిజిస్టర్ పరిచారు.

## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా కేంద్రంలోని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులుగా భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులుగా, కుదురుపాక రాజేష్, బానోత్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా, జానుపట్ల జయరాజ్, కంచర్ల రాజు, కన్వీనర్ గా తిప్పనపల్లి రాజు, కో కన్వీనర్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీగా, కనకం సంజీవ, జిల్లా లీగల్ టీం అడ్వైజర్, అడ్వకేట్, కన్నోజు సునీల్ కుమార్, లను నియమించినట్టు అంతర్జాతీయ మా హక్కుల కమిషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు భానోత్ వెంకన్న ప్రకటనలో తెలిపారు, మానవహక్కుల పరిరక్షణ కోసం బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేసి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక కాబడ్డ జిల్లా కమిటీ సభ్యులకు తెలిపారు.

## సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం (ఐ డి ఓ సి) పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాల ప్రక్కన సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం (ఐ డి ఓ సి) పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించి మాట్లాడుతూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణం జరగాలన్నారు. త్వరిత గతిన కాంపౌండ్ వాల్, వెల్వేషన్, పెయింటింగ్, గ్రీనరి భవన సుందరీకరణ పనులు పూర్తి చేయాలనీ, పనులు నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుత్తేదారులు, తదితరులు ఉన్నారు.

## వామ్మో తాండూర్ లో దొంగల భయం

### -కాపుగాసి చాకచకంగా కారులో ఉన్న మహిళను నమ్మించి చేతివాటం క్షణాల్లో ఒక లక్ష 29, వేలు చోరీ

అక్షర విజేత, తాండూరు






తాండూరు పట్టణం నడి బొడ్డున పట్టపగలు చోరీ చోటు చేసుకుంది. మహిళలు నమ్మించి చేతివాటం తో క్షణాల్లో డబ్బులు మాయం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని బుధవారం మెట్రో మనీలా హోటల్ సమీపంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... బొంరాస్పేట్ మండలం బురాన్ పూర్ కు చెందిన మూడవత్ రాజు యాలాల మండలం సంగాయి గుట్ట తండాకు చెందిన శారదను వివాహం చేసుకున్నాడు. శారద తల్లి అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్స నిమిత్తం శారద వద్ద ఉన్న రెండున్నర తులాల బంగారాన్ని తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు మార్గంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకొని బంగారానికి కుదురు బెట్టి ఒక లక్షా, 30, వేలు ను తీసుకున్నారు. అందులోనుండి వారి ఖర్చు నిమిత్తం ఒక వెయ్యి ఖర్చు చేయగా మిగిలిన ఒక లక్ష 1,29 వేలను ఒక కవర్లో ఉంచి అందులో పట్టా పాస్ పుస్తకంతో పాటు వర్జినల్ ఆధార్ కార్డు ఉంచారు. ఏం పేరు మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో బ్యాంకు పని ముగించుకొని మెట్రో హోటల్లో భోజనం చేసుకొని ఐదు గంటల 20 నిమిషాల సమయం లో తర్వాత హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపానికి రాగానే కారు వెనకటైరు పంచర్ కావడంతో మూడవత్ రాజు టైర్ ఇప్పుకొని పంచర్ చేసుకో ని వచ్చేంతవరకు కారులో కూర్చోవాలని కవర్ జాగ్రత్తగా చూసుకోమని శారదకు చెప్పి అక్కడి నుండి వెళ్లిపోయాడు. అది అదులుగా తీసుకొని దొంగ శారదను ఏ మార్చి వెనుక టైర్ లేదు కార్ పడిపోతే దాంతోపాటు నీవు కూడా పడిపోతావు ఒకసారి వెళ్లి చూసుకో అంటూ ఏదో చెప్తూ ఆమె కారు నుంచి దిగగానే కారులో ఉన్న కవర్తో పరారయ్యాడు. వెంటనే శారద చేరుకొని కారులో చూసేసరికి కవర్ కనిపించకపోవడంతో భర్తకు ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెళ్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. తన తల్లి ఆరోగ్య నిమిత్తం తీసుకున్న డబ్బులు దొంగలపాలు కావడంతో తన తల్లి ఆరోగ్యం ఏమవుతుందోనని బాధితురాలు కన్నీటి పర్యంతమైంది.

## రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండించిన కాన్టెస్టెంట్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో





గత నెలలో దాడికి గురైన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ని కలిసి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి హిందూ మతం పట్ల, ధార్మిక విషయాల్లో విశేషమైన అవగాహన కలిగి ఉండి సనాతన ధర్మం కొరకు పాటుపడుతున్న ఆయన పై దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి హిందూ సమాజం మొత్తంగా రంగరాజన్ కి మద్దతుగా నిలవడం ఆయన గొప్ప తనానికి నిదర్శనం కొనియాడారు.. తదనంతరంఆయనతో పలు ధార్మిక అంశాలను గూర్చి చర్చించిన సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు పవన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ.

### - ప్రొఫెసర్.గుగులోతు.రాజు

అక్షర విజేత నల్లబెల్లి



నల్లబెల్లి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ గుగులోతు. రాజు 10 తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పెన్సిళ్లు అందజేయడం జరిగింది. అనంతరం గుగులోతు రాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదివి పదవ తరగతిలో అధిక మార్కులు సాధించాల్సిందిగా కోరుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్ ఇస్తానని తెలియజేశారు. తను జీవితంలో ఎంత కష్టపడి చదివి ఎలా ఎదిగారో తెలియజేసి విద్యార్థులలో ప్రేరణ కలగజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. వసంత మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రధానోపాధ్యాయురాలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వడదెబ్బపై కూలీలకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలి





### -జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి.

### -మండల అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి.

### -ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ప్రస్తుత వేసేవి కాలంలో పలు రకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు, ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థినీ, విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకో వాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పనికి ఆహార పథకం వెళుతున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా వారు పనిచేస్తున్న చోట్ల త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకో వాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని, వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించు కోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితి అధికారి దేవ రాజ్, డి ఈ ఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలి.







### -అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి.

### -మండల స్థాయి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి.

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చోరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడ కుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించు కోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాల ను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాల ను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జర్నలిస్టుల మహాసభలు ఘనంగా





### -కృష్ణ టీవీ9 రిపోర్టర్

అక్షర విజేత, షాబాద్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం (టీయూడబ్ల్యూజే) మరియు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయూ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ద్వితీయ జర్నలిస్టుల మహాసభలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత, అలాగే ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించబడింది.ఈ సందర్భంగా 25 సంవత్సరాలుగా మీడియా రంగంలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టు దర్శనాల కృష్ణ (టీవీ9) గారిని దేవుపల్లి అమర్ (ఐజెయూ జాతీయ నాయకుడు) ఘనంగా సన్మానించారు. ఆయన మీడియా ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన విధానాన్ని ప్రశంసిస్తూ, "సత్యాన్ని సమర్థంగా ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర అపారము. వారి హక్కులను కాపాడడం ప్రభుత్వంతో పాటు సమాజం కూడా కర్తవ్యం అనాలి" అని దేవుపల్లి అమర్ అన్నారు.ఈ మహాసభలో పాల్గొన్న పలువురు వక్తలు జర్నలిస్టుల భద్రత, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, నివాస స్థలాల కేటాయింపు, పింఛను వంటి అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, కొండ విజయ్, టీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి, ఇతర సీనియర్ జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.అంతరం గ్రామ ప్రజల నుండి ప్రత్యేక సన్మానం ఇంతేకాకుండా, అంతరం గ్రామ ప్రజలు సీనియర్ జర్నలిస్టు దర్శనాల కృష్ణ గారిని ప్రత్యేకంగా సన్మానించారు. మీడియా రంగంలో ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా, గ్రామస్థులు ఘనంగా సత్కారం అందజేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "ప్రజా సమస్యలను నిస్వార్థంగా వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. వారి సేవలకు గౌరవంగా మా గ్రామం తరపున ఈ చిన్న గుర్తింపు ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాం" అని అన్నారు.గ్రామస్తుల సన్మానం జర్నలిస్టులకు మరింత ఉత్తేజాన్ని కలిగించిందని, ప్రజా సమస్యలపై మరింత ధైర్యంగా, నిబద్ధతతో పనిచేసేలా ఈ కార్యక్రమం తమకు స్ఫూర్తినిచ్చిందని పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.ఈ మహాసభ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఓ గొప్ప వేదికగా నిలిచిందని, పాల్గొన్న ప్రతి ఒక్కరూ భావించారు.